రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ద్వితీయ స్థానం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8 : తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడా పోటీల్లో చల్వాయి 5వ బెటాలియన్‌కు చెందిన పోలీస్ క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను శనివారం గౌరవ కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్, జేపీ సద్దాంహుస్సేన్‌లు అభినందించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో జరిగిన 3వ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచి డీజీపీ చేతుల 25మెడల్స్ అందుకున్నట్లు తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8 : మండలకేంద్రంలో అరుణోదయయూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మాస్టర్స్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలు శనివారం ప్రారంభమయ్యాయి. అనంతరం బాల్ బ్యాడ్మింటన్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ప్రసాద్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి దనసరి సూర్య, సీనియర్ పీడీలు ధనపతిరెడ్డి, నర్సింహులు, పీఈటీలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎలమంచిలి రాఘవేంద్రరావు, పాలడుగు వెంకటకృష్ణ, గోపి, శ్యాంప్రసాద్, ఆకుల యుగేందర్, క్రీడల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ప్రజాపాలనతో ప్రజలను మోసం చేసిన సీఎం'

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 8 : ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను పూర్తిగా మోసం చేశాడని, మాటలతో గారడీ చేస్తూ అబద్ధాల ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు సొల్లెటి గణేశ్‌చారి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రానున్న జీపీ ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వాత పెడుతారన్నారు. అర్హులకు అన్యాయం చేస్తే బీఎస్పీ బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

ముగిసిన సమ్మక్క-సారలమ్మ జాతర

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8 : మండలంలోని చల్వాయి జీపీ పరిధిలోని పూట్ ఫారమ్‌లో గత మూడు రోజులుగా జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం ముగిసింది. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని నిలువెత్తు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించారు. శనివారం సాయంత్రం ఆలయ పూజారి ఈసం సమ్మయ్య ఆధ్వర్యంలో గిరిజన సంస్కృతీసాంప్రదాయాల ప్రకారం సమ్మక్క-సారలమ్మను వనప్రవేశానికి పంపించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 25 పశువుల పట్టివేత

ఏటూరునాగారం, ఫిబ్రవరి 8 : అక్రమంగా వాహనంలో తరలిస్తున్న పశువులను స్థానిక పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. చర్ల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా వాహనంలో హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీ చేపట్టి వ్యానులోతరలిస్తున్న 25పశువులను పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేశారు. పశువులను రాంపూర్ గోశాలకు తరలించారు.

విద్యుత్ తీగలు అమర్చిన ఐదుగురి బైండోవర్

వాజేడు, ఫిబ్రవరి 8 : అడవి జంతువుల వేటకోసం విద్యుత్ తీగలు అమర్చి ఉచ్చులు పెడుతున్న ఐదుగురిని శనివారం వాజేడు పోలీసులు తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేశారు. వాజేడు ఎస్సై ఎన్ రాజ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. మండలంలోని ముల్కనపల్లి గ్రామానికి చెందిన కుడెం లాలయ్య, కుడెం కృష్ణ, మడకం రాజు, సప్కు లాలు, కోడె శ్రీనివాస్ అనే ఐదుగురు పంట రక్షణ పేరుతో పొలాల్లో అడవి పందుల వేటకోసం విద్యుత్ తీగలు(కరెంట్ ఉచ్చులు) అమర్చారు. వారిని తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593

★ Hiring marketing executives & technicians for Solar company experience & freshers can apply Qua: degre /IT/Diploma Ph: 9618290901
NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

CHANGE OF NAME

I, **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR,** Aged 26 yrs, Occu: House Wife, R/o. H.No. 7-3, Kasimpally Village, Bhupalpally Mandal, Jayashankar Bhupalpally Dist. My name Changed from **USAKAMALLA BHULAXMI,** to **BONTHALA GEETHA SRI, W/o. BONTHALA RATNAKAR,** for all purposes.

శ్రీలక్ష్మిగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FLAT FOR SALE

★Appartment Flat for Sale in Karunya Homes, 5th Floor, 850 Sq.ft., Siddhartha Nagar, Fatima Nagar, Kazipet, Price: Rs. 30 Lakhs. Contact through Whatsapp message: 9440509659.
NT-08565

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన జ్యోతి

చిట్యాల, ఫిబ్రవరి 8 : నిత్యం ప్రజల మధ్య ఉంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదామని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జూకల్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి మాజీ ఎమ్మెల్యే గండ్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు సమయం ఆసన్నమైందని, గ్రామంలో బీఆర్ఎస్ దళం తమ గళం విప్పాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమష్టిగా కష్టపడితే గెలుపు తథ్యమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను గడపగడపకూ తీసుకెళ్లాలన్నారు. రానున్న కాలం బీఆర్ఎస్‌దేనని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. నికార్సైన నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14నెలలు గడుస్తున్నా నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కాలువలు, వాగుల్లో నీరు లేక పంటలు ఎండుతున్నాయని, రైతుల ఉసురు తగులుతుందన్నారు. డీబీఎం-38 కెనాల్ ద్వారా ఇంతవరకు నీరు అందించింది లేదన్నారు. రైతుల్లో వ్యతిరేకత మొదలైందని, కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని వివరించారు.

అబద్ధపు పునాదులకు చరమగీతం పాడాలి : గండ్ర జ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వపు అబద్దాల పునాదులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చరమగీతం పాడాల్సిందేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. పాలన చేతకాకనే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో మన బలగాన్ని పెంచుకోవాలని అన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, ఉపాధ్యక్షుడు కాట్రేవుల కుమార్, మండల యూత్ ప్రెసిడెంట్ టీ నవీన్, నాయకులు దావు వీరారెడ్డి, కొత్తూరు రాజిరెడ్డి, కర్రె అశోక్‌రెడ్డి, పిట్ట సురేశ్, నోముల నాగరాజ్, తొట్ల ఐలయ్య, పుట్టపాక మహేందర్, మహిళా నాయకులు మల్లక్క, శ్రీదేవి, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ములుగు జిల్లా నాయకుడు బొట్ల కార్తీక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. - ములుగు రూరల్

టేకుమట్లలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

టేకుమట్ల, ఫిబ్రవరి 8 : రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల పోస్టర్‌ను శనివారం మండలకేంద్రంలో వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్నేహభావంతో ప్రశాంతంగా క్రీడలను నిర్వహించుకోవాలని, రాష్ట్ర స్థాయి పోటీలు టేకుమట్లలో నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి రూ.1,00,116, రెండో బహుమతి రూ.50,116 ఇవ్వనున్నట్లు నిర్వహకులు శ్రీధర్, షరీఫ్, రంజిత్ తెలిపారు. ఎంట్రీ ఫీజు తదితర పూర్తి వివరాలకు ప్రణీత్ 7989619396, అరవింద్ 9391269846, అక్రమ్ 9553226812, రాజేందర్ 82478226857 నంబర్లను సంప్రదించాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సరోత్తంరెడ్డి, ఆదిరఘు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, మండల అధ్యక్షుడు శంకర్, కత్తి సంపత్, కొయ్యల చిరంజీవి, దొంతుల శ్రీను, రమేశ్, నాగరాజు, సతీశ్ పాల్గొన్నారు.

సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 8 : సింగరేణిలో గతంలో కంటే ప్రస్తుతం రాజకీయ జోక్యం ఎక్కువైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సమస్యలపై యాజమాన్యం జవాబుదారితనంగా పనిచేయడం లేదని, చిన్న చిన్న సమస్యలు అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందన్నదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని, డబ్బులు తీసుకొని ట్రాన్స్‌ఫర్స్ విచ్చల విడిగా చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణికి నూతన గనులు రాకుంటే భవిష్యత్తు లేదన్నారు. సంస్థ అభివృద్ధి కోసం కొత్త బావుల ఏర్పాటు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేవడానికి ఏఐటీయూసీ దశల వారీగా పోరాటాలు చేస్తుందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోట పలుకుల రమేశ్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్ నాయక్, కార్మికులు పాల్గొన్నారు.

మావోయిస్టుల కదలికలపై నిఘా పెట్టాలి : ఏఎస్పీ

వాజేడు, ఫిబ్రవరి 8 : పేరూరు పోలీసు స్టేషన్‌ను ఏటూరునాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సీఆర్పీఎఫ్ క్యాంపులోని అన్ని గార్డులను తనిఖీచేసి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీఆర్పీఎఫ్ డీఎస్పీతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి, గుడుంబా, కోడిపందేలు, పేకాట వంటి జూదాలను అరికట్టాలన్నారు. అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు పెట్టే వారిని ఊపేక్షించి లేదని, వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని పోలీసు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వెంకటాపురం సీఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

వనదేవతలకు ముందస్తు మొక్కులు

తాడ్వాయి, ఫిబ్రవరి 8 : ముందస్తు మొక్కులతో ఆదివాసీ గిరిజన దైవాలు కొలువైన మేడారం జనసందోహంగా మారింది. వివిధరాష్ట్రాల నుంచి భక్తులు తల్లులను దర్శించుకునేందుకు శనివారం భారీగా తరలివచ్చారు. దీంతో అమ్మవార్ల గద్దెల ప్రాంగణంతోపాటు మేడారం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు మొదట జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకున్నారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లించుకున్నారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

జాతరకు టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు

ములుగురూరల్, ఫిబ్రవరి 8 : మేడారం మినీ జాతరలో భాగంగా నేటి నుంచి ఈ నెల 16వ తేదీ వరకు ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ టీఎస్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కలెక్టరేట్ జూనియర్ అసిస్టెంట్ శివకృష్ణ, 2గంటల నుంచి రాత్రి 9గంటల వరకు జూనియర్ అసిస్టెంట్ రాకేశ్, రాత్రి 9నుంచి ఉదయం 6గంటల వరకు జూనియర్ అసిస్టెంట్ దిలీప్ అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు 18004257109టోల్‌ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్య తలెత్తిన ఈ నంబర్‌కు తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు.

వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

మంగపేట, ఫిబ్రవరి 8 : కోమటిపల్లిలో అటవీశాఖ రేంజ్ అధికారి అశోక్ ఆధ్వర్యంలో అటవిలో అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలు, వ్యనప్రాణి సంరక్షణపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వ డీఆర్వో కోటేశ్వర్, బీటు అధికారులు ప్రశాంత్ కుమార్, రవీన్, బాలకృష్ణ, సౌజన్య, శ్రీలత పాల్గొన్నారు.

సూపర్‌వైజర్, డీడబ్ల్యూవోపై కలెక్టర్ విచారణ జరపాలి

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 8 : వెంకటాపురం మండల సీడీపీవో ధనలక్ష్మి చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడానికి కారణమైన సూపర్‌వైజర్, డీడబ్ల్యూవోపై క్షేత్ర స్థాయిలో కలెక్టర్ విచారణ జరపాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీశ్ కోరారు. మండలకేంద్రంలో శనివారం మండల అధ్యక్షుడు తుర్స కృష్ణబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘటన జరిగిన రోజులు ఉన్నతాధికారులు విచారణ పేరుతో పంపిస్తే విచారణ చేసే అధికారులు గుట్టుచప్పుడు కాకుండా వారికి నచ్చిన వారితో సమావేశం ఏర్పాటు చేసుకొని వెళ్లిపోతున్నారని, కారకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి, సూపర్‌వైజర్, కొందరు అంగన్‌వాడీ టీచర్ల వల్లే ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సతీశ్ ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి కారకులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో తాటి రాంబాబు, పూనెం అర్జున్, తాటి నాగరాజు, బొగ్గుల రాజ్‌కుమార్, మడకం రమేశ్, మడకం దేవికుమారి, మడకం కృష్ణవేణి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలి

జెజ్జరి దామోదర్‌రావు

వాజేడు, ఫిబ్రవరి 8 : ఏజెన్సీ ప్రజల ప్రధాన ఆదాయ వనరు అయిన తునికాకు సేకరణ కోసం తక్షణమే తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరి దామోదర్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తునికాకు సేకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసే కుట్ర చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి నెల వచ్చినా ఇప్పటి వరకు తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టలేదని ఆరోపించారు. 2016 నుంచి 2022 సంవత్సరం వరకు పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయకుండా అటవీశాఖ అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఖాతాల్లో బోనస్ నిధులు జమచేయాలని, అటవీ జంతువుల వలన నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి రైతులకు అటవీశాఖ నుంచి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 8 : స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ, మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతీరాజ్, మాస్టర్ ట్రైనర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన సిబ్బందిని నియమించి, వారికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సిబ్బందికి వివరించాలని సూచించారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లు వారీగా షెడ్యూల్ తయారు చేయాలన్నారు. సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, ఆర్డీవో రవి, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 8 : జీవితంలో స్థిరపడేందుకు విద్యార్థులు చదువులో రాణించాలని సంజోష్ ఫౌండేషన్ నిర్వాహకులు, సినీ హీరో సంజోష్, విజన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధి రాచపల్లి ఉపేంద్రరాజు కోరారు. మండలంలోని రామన్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 145 మంది విద్యార్థులకు వారు శనివారం బ్యాగులు, నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, టైలు, షూలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. అదేవిధంగా సైన్స్‌ఫెయిర్‌లో జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు గార రక్షిత, గార మైథిలిలను ప్రోత్సహిస్తూ రూ.10వేల చొప్పున అందజేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన 92మంది ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్స్ పుస్తకాలను సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ సూచన మేరకు వారు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో మల్లయ్య, ఉపాధ్యాయులు కోడి వెంకటేశ్వర్లు, ఉట్నూరి రాంబాబు, పర్వతాల రమాదేవి, పీ ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే వారికే టికెట్ ఇవ్వాలి

ములుగురూరల్, ఫిబ్రవరి 8 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులను, నిత్యం ప్రజల కోసం పనిచేసే వారికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు మెజార్టీగా టికెట్లు ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ములుగులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంతోపాటు ములుగు జిల్లా ఉద్యమంలో ఉన్న వారిని గుర్తించాలని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడే ఉద్యమకారులను గుర్తిస్తారని అనంతరం మర్చిపోతారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఉద్యమకారులకు ఇవ్వాలని అన్నారు. ఈ విషయమై రాజకీయ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలని, లేదంటే ఈ నెల స్వతంత్రంగా కూటమిగా ఏర్పడి అభ్యర్థులుగా నిలబెడుతామని అన్నారు. ఈ నెల 13వ తేదీన రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మధ్యాహ్న 12గంటలకు జరిగే సమావేశానికి ఉత్సాహవంతులు, విద్యావేత్తలు, యువకులు, ఉద్యమకారులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్వల సంజీవరాజు, వెంకన్న, సాంబయ్య, శ్రీను పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 8 : మున్సిపల్ పరిధి కారల్ మార్క్స్ కాలనీ 25వ వార్డు లో బోరును మరమ్మత్తు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు కమిషనర్ శ్రీనివాస్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజు సతీశ్ మాట్లాడారు. 25వ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవికాలం సమీపిస్తున్నందున నీటి కొరత లేకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సమయాన్ని పెంచాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నేరెళ్ల జోసెఫ్, 25వ వార్డు సహాయ కార్యదర్శి యాకూబ్‌పాషా, నాయకులు మట్టి కృష్ణ, చంద్రయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో మార్మోగుతున్న వేద మంత్రోచ్ఛరణలు

ద్విలింగాలకు పూజలు చేస్తున్న వేద పండితులు

మహదేవపూర్ (కాళేశ్వరం),ఫిబ్రవరి 8 : మహా కుంభాభిషేక మహోత్సవ నేపథ్యంలో కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రం రుత్వికుల వేద మంత్రోశ్చరణలతో మార్మోగుతున్నది. 43 ఏండ్ల తర్వాత రెండో సారి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం చేపట్టడంతో కాళేశ్వర క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శనివారం వేద పండితులు వివిధ పూజలు వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు క్షేత్రానికి వచ్చి గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ఈ మహత్తర ఘట్టాన్ని చూసి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

నేడే ముఖ్యమైన ఘట్టం

కాళేశ్వరముక్తీశ్వర క్షేత్రంలో మూడు రోజుల పాటు నిర్వహించే మహాకుంభాభిషేక మహోత్సవంలో నేడు ముఖ్యమైన ఘట్టం నిర్వహించనున్నారు. ఉదయం 10:42 గంటలకు మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని తుని తపోవన సచ్చిదానంద సరస్వతి స్వామి నేతృత్వంలో నిర్వహిస్తారు.నేటి సాయంత్రం పూజ కార్యక్రమాలతో మహా కుంభాభిషేక ఘట్టం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికాకెలె తగిన ఏర్పాట్లు చేశారు. శనివారం ఆలయ పరిసరాలు, ఏర్పాట్లను కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. బందోబస్తుపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈవో మహేశ్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి పాల్గొన్నారు. మహా కుంభాభిషేక చవరి ఘట్టంలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రులు ఎంపీలు రానున్నారు. ఈ నేపథ్యంలో కన్నెపల్లి వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.పనులను అధికారులు పర్యవేక్షించారు.

కాంగ్రెస్‌ది నయవంచన

- సర్వేలో బీసీలను తక్కువ చేసి చూపిస్తున్నది
- రిజర్వేషన్లపై ద్రోహం చేస్తే గుణపాఠం తప్పదు

బీసీల రిజర్వేషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతున్నదని బీసీ సంఘాల నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా ఉన్న తమను సర్వేలో తక్కువ చేసి చూపించడం మోసం చేయడమే. తాము అధికారంలోకి వస్తే జనగణన చేసి బీసీలకు 42 శాతం కోటా రాజ్యాంగం ప్రకారం పెంచుతామని చెప్పి విస్మరించడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్ ప్రకారం కేంద్రానికి నివేదిక అందిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కొంత మంది కాంగ్రెస్ పెద్దల స్వలాభం కోసం బీసీలను తక్కువ చేసి చూపించడం సరైంది కాదని అంటున్నారు. ప్రభుత్వం మళ్లీ రీ సర్వే జరిపించి బీసీల జనాభా పూర్తి స్థాయిలో ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

సర్వే పారదర్శకంగా జరుగలేదు..

మంగపేట, ఫిబ్రవరి 8 : కులగణన కోసం చేసిన సర్వే పారదర్శకంగా జరుగలేదు. ఎన్యుమరేటర్లకు వారు నిర్వహించే సర్వేకు సంబంధించి నివాసాల జాబితాను సక్రమంగా ఇవ్వలేదు. ఇక జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలే తీసుకోలేదు. ఇలా సర్వేలో వివరాలు నమోదు కాని బలహీన వర్గాలకు చెందిన వారు రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఉన్నారు. దీని వల్ల బీసీల సంఖ్య తక్కువగా నమోదైంది. కుల గణన సర్వేను ప్రత్యేకంగా, పారదర్శకంగా చేస్తే బీసీల శాతం ఎంత అనేది లెక్క తేలుతుంది. మొక్కుబడిగా, అశాస్త్రీయంగా హడావుడి సర్వే చేస్తే ఖచ్చితమైన లెక్క రాదు. దీని వల్ల బీసీలు అనేక విధాలుగా నష్టపోయే అవకాశాలున్నాయి. కులగణన సర్వేను మళ్లీ జరుపాలి.

-గుడివాడ శ్రీహరి, బోరునర్సాపురం, మంగపేట

కుల గణన తప్పుల తడకగా ఉంది..

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8 : బీసీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉంది. ఓట్ల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పుడు సుప్రీంకోర్టు గైడ్‌లెన్స్ ప్రకారం కేంద్రానికి నివేదిక అందిస్తామని చెప్పడం సిగ్గుచేటు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం పలికిమాలిన చర్యం. ప్రభుత్వం మళ్లీ రీ సర్వే జరిపించి బీసీల జనాభా పూర్తి స్థాయిలో ప్రకటించాల్సిందే. 2014లో బీఆర్ఎస్ చేపట్టిన సమగ్ర సర్వేకు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో బీసీలను తగ్గించి చూపడం ఎంత వరకు సమంజసం.

- బైకాని ఓదేలు -తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు

జనాభాను తక్కువ చేసి చూపించడం సరికాదు

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 8 : రాష్ట్రంలో అధికంగా ఉన్న బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనలో తక్కువ చేసి చూపించడం సరికాదు. బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి. ఇలాంటి అసంపూర్తి సర్వేను ప్రభుత్వం ఆమోదిస్తే బీసీలు తీవ్రంగా నష్టపోతారు. ప్రజలు అందుబాటులో లేరని బీసీ జనాభాలో కోత విధించారు. బీసీలకు ప్రాధాన్యతను తగ్గించేందుకు కంకనం కట్టుకున్నట్లు తెలుస్తుంది.

- బెజ్జని పూర్ణ, మున్నూరు కాపు సంఘం మండల నాయకుడు

మరో ఉద్యమం చేయడానికి సిద్ధం..

వెంకటాపూర్, ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం కులగనణలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించడం, యావత్ తెలంగాణ బీసీ బిడ్డలను అవమానించినట్లే. కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కచ్చితమైన ఆధారాలతో ఉండేది. నేడు ఈ ప్రభుత్వం చాలా మందిని సర్వే చేయకుండానే తప్పుడు లెక్కలతో తూతూ మంత్రంగా సర్వే అని వివరాలు వెల్లడించింది. దీని ద్వారా బీసీలకు రిజర్వేషన్ పరంగా అన్యాయం జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఉండే భాగస్వాములే కాంగ్రెస్ సర్వేని తప్పుపట్టడం విడ్డూరంగా ఉంది. కొంత మంది కాంగ్రెస్ పెద్దల స్వలాభం కోసం కొన్ని కులాలను ఎక్కువ చేసి చూపించడం, బీసీలను తక్కువ చేసి చూపించడం సరైన నిర్ణయం కాదు. బీసీలంతా ఒక్కటై మరో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలి.

- అంతటి రాముగౌడ్, లక్ష్మీదేవిపేట

సకాలంలో వాహన పన్నులు చెల్లించాలి

గణపురం, ఫిబ్రవరి 8: రవాణా వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో వాహన పన్నులు చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన ఆర్థిక రాబడి టార్గెట్‌కు రవాణా శాఖ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు చేయనున్నట్లు చెప్పారు.

కేటీకే 8ఇంక్లైన్ ఉద్యోగులకు కౌన్సెలింగ్

గణపురం, ఫిబ్రవరి 8 : మండలంలోని బస్వరాజుపల్లి కేటీకే 8 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న మైన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు శనివారం సింగరేణి అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారు. విధులకు గైర్హాజరవుతున్న కారణంగా వారి ఇండ్ల వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. జనవరిలో 10కంటే తక్కువ మస్టర్లు ఉన్న ఉద్యోగులను గుర్తించి మొత్తం 126మంది జాబితా తయారు చేసి దశల వారీగా కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో 31 మంది ఉద్యోగుల ఇళ్లను సందర్శించి అవగాహన కల్పించామన్నారు. కేటీకే 8 ఇంక్లయిన్ మైన్ సంక్షేమ అధికారి సాయికృష్ణ, యూనియన్ నాయకులు శ్రీకాంత్, రాజేశ్, కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు పూర్తిపై స్పష్టత ఇవ్వాలి

టేకుమట్ల (మల్లూర్), ఫిబ్రవరి 8 : తాడిచర్ల- భూపాలపల్లి రోడ్డు పనులను పూర్తి చేయమంటే ఎప్పుడు చేస్తారో చెప్పకుండా, పూర్తి చేసే బాధ్యత మాదే అని మంత్రి మెప్పు కోసం కొంత మంది కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగరి హరీశ్, తాడిచర్ల మాజీ ఎంపీటీసీ రావుల కల్పనా మొగిలి అన్నారు. 20 ఏండ్లు అధికారంలో ఉన్న మీ నాయకుడు తాడిచర్లకు ఒక్క కార్యాలయం కూడా తీసుకురాలేదని, తమ నాయకుడు పుట్ట మధు గెలిచిన తర్వాత నాలుగేండ్లలో మంథని నుంచి అన్ని కార్యాలయాలను తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేశాడన్నారు. కోట్ల నిధులతో వంతెనలు, రోడ్లు నిర్మించి ప్రజా రవాణను మెరుగుపర్చిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందన్నారు.

తాటిచెట్లు తొలగించడంపై ఆందోళన

కాటారం, ఫిబ్రవరి 8 : రహదారి విస్తరణలో భాగంగా తాటి చెట్లను తొలగించడంతో తమకు నష్టం వాటిల్లిందని, చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని గీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు శనివారం ఆందోళన చేశారు. మండలంలోని శంకరంపల్లి స్టేజీ సమీపంలోని మూలమలుపు వద్ద కాటారం-మంథని ప్రధాన రహదారిని ఫోర్ లేన్ రోడ్డుగా విస్తరిస్తున్న క్రమంలో 50 వరకు తాటి చెట్లను కాంట్రాక్టర్ జేసీబీతో కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చీటూరి రాజలింగు, మార్క రవీందర్, మారగోని రాజబాపు, రవీందర్, వెంకన్న, రాజు, స్వామి, గణపతి, తిరుపతి, సత్యం, కార్తీక్, అంజయ్య పాల్గొన్నారు.